మొబైల్ మైకం..
కండ్లకు శాపం



మందగిస్తున్న మెదడు, వెన్నెముక
సెల్‌ఫోన్ బానిసల్లో అత్యధికంగా
11-18 ఏండ్ల మధ్యవారే

› 12


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


ప్రపంచంలోనే అతిచిన్న
అడవి పిల్లి



పోచారం అభయారణ్యంలో..
మచ్చల పిల్లి కోసం నాలుగు
నెలలుగా సాగిన సెర్చ్ ఆపరేషన్
› 3


సోమవారం
MONDAY
5.2.2024

కరీంనగర్
KARIMNAGAR

పేజీలు: 16
Pages: 16

సంపుటి (Volume): 13 ॥ సంచిక (Issue): 221 ॥ వెల (Price) రూ.6.50

దశమి

సోమవారం, సూర్యోదయం: 6-47, సూర్యాస్తమయం: 6-13. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: దశమి సాయంత్రం 5-25 వరకు. నక్షత్రం: అనురాధ ఉదయం 7-54 వరకు, తదుపరి జ్యేష్ఠ. వర్జ్యం: పగలు 1-26 నుంచి పగలు 3-01 వరకు. రాహుకాలం: ఉదయం 8-13 నుంచి ఉదయం 9-39 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-52 నుంచి పగలు 1-38 వరకు. అమృతకాలం: ఉదయం 10-53 నుంచి పగలు 12-28 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## • పొద్దున సుద్దులు.. పగలు బూతులు!

*'రాజకీయాలంటే వ్యక్తిగత దూషణలు కాదు. ప్రజాజీవితంలో విలువలకు కట్టుబడాలి. నేతల ప్రవర్తనను ప్రజలు గమనిస్తారు' అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, 'రాజకీయాల్లో దుర్భాషలు సరికాదు' అని సినీ నటుడు చిరంజీవి ఆదివారం ఉదయం పద్మ అవార్డుల సన్మానంలో సూచించారు. వారి మాటను గౌరవిస్తానని.. ఇక వ్యక్తిగత దూషణలకు వెళ్లబోనని సీఎం రేవంత్ వేదికపైనే మాట ఇచ్చారు. ఇది జరిగిన కొన్ని గంటలకే విలేకరుల సమావేశంలో మాజీ సీఎం కేసీఆర్‌ను నోటికొచ్చినట్టు దుర్భాషలాడారు. -ఇదీ ఆయన చిత్తశుద్ధి.*

## • 'నమస్తే' ప్రశ్నలకు జవాబు చెప్పలేక!

'రాష్ట్ర విభజన సమయంలో కృష్ణాజలాల పంపిణీపై 66:34 నిష్పత్తిలో చేసుకున్న అవగాహన ఒక సంవత్సరానికే పరిమితం కదా, దాన్ని కేసీఆర్ అంగీకరించిన పూర్తిస్థాయి ఒప్పందంగా ఎలా చెప్తారు?' అని 'నమస్తే తెలంగాణ' విలేకరి ప్రశ్నించగానే జవాబు లేక సీఎం రేవంత్ నీళ్లు నమిలారు. 'నీ పేరేంది? ఏ పేపరు నీది? మీరంతే కదా' అని అడ్డదిడ్డంగా మాట్లాడి విలేకరుల సమావేశం ముగించి వెళ్లిపోయారు.

## • విభజన చట్టం రాసింది కేసీఆరే!

'తెలంగాణ రాష్ట్రమిచ్చిందీ, వరాలన్నీ గుప్పించిందీ కాంగ్రెస్' అన్ని ఇన్నాళ్లుగా చెప్తూవస్తున్న రేవంత్ ఇవ్వాళ కొత్త లాజిక్ సృష్టించారు. తెలంగాణ ఏర్పాటుకు ప్రాతిపదిక అయిన విభజన చట్టాన్ని కేసీఆరే రాశారని, అందువల్ల కృష్ణా జలాల పంపిణీలో జరిగే అన్యాయానికి ఆయనే బాధ్యత వహించాలని చెప్పకొచ్చారు. మరి చట్టాన్ని కేసీఆర్ రాస్తే రాష్ట్రాన్నీ కేసీఆరే తెచ్చినట్టు కదా! ఒకవేళ చట్టంలో కేసీఆర్ అన్యాయం చేస్తే.. దాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు సరిచేయలేదు? ప్రాజెక్టులు అప్పగించాలని కేసీఆరే రాసుంటే.. మరి అధికారంలో ఉన్న పదేండ్లు ఆయన అప్పగించలేదు కదా! కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎందుకు అప్పగించినట్టు?

## • నవ్విపోదురు గాక!

60 ఏండ్ల ఉమ్మడి వలస పాలనలో కన్నా పదేండ్ల కేసీఆర్ పాలనలోనే తెలంగాణ సర్వనాశనమైందట!. వైఎస్, చంద్రబాబులతో కేసీఆర్ కుమ్మక్కయ్యారట. ఇవీ కాంగ్రెస్ ముఖ్యుల మాటలు. తెలంగాణలో సాగునీళ్లు, కరెంటు 60 ఏండ్లు ఎట్లుండె? ఈ పదేండ్లలో ఎట్లున్నయ్? 60 రోజుల రేవంత్ పరిపాలనలో ఎట్లున్నయ్? తెలంగాణ ప్రజలకు తెల్వదా? వైఎస్, చంద్రబాబుతో కేసీఆర్ కుమ్మక్కు అయ్యుంటే అసలు తెలంగాణ ఉద్యమం ఎక్కడిది? ప్రత్యేక రాష్ట్రమెక్కడిది? రేవంత్‌కు సీఎం పదవెక్కడిది? ఇదీ రాజకీయ పరిశీలకుల ప్రశ్న.



శ్రీశైలం ప్రాజెక్టు ఫైల్ ఫొటో

## అతి తెలివి బంజెయ్ రేవంత్

### పాలన చేతగాక బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై విషం: హరీశ్

కాంగ్రెస్ చేసిన మోసాన్ని అసెంబ్లీ సాక్షిగా బయటపెడ్తం
ప్రాజెక్టులు ఇయ్యాలంటే మేం కేంద్రానికి షరతులు పెట్టినం
కేంద్రం ఒప్పుకోలే.. కేఆర్ఎంబీకి మేం ప్రాజెక్టులు ఇయ్యలే
పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుపై మాట్లాడే హక్కు నీకు ఉన్నదా?
నాడు టీడీపీలో ఉండి నోర్మూసుకున్న నువ్వా మాట్లాడేది?
ముఖ్యమంత్రిగా ఉన్నవ్.. హుందాగా మాట్లాడటం నేర్చుకో..
హైదరాబాద్‌కు నీళ్లులేకుండా చేసినవ్.. ఇదీ నీ నిర్వాకం
సీఎం రేవంత్‌పై విరుచుకుపడిన మాజీ మంత్రి హరీశ్‌రావు
కేంద్రంతో లాలూచీ పడే ప్రాజెక్టుల అప్పగింత: జగదీశ్‌రెడ్డి



› 2

'శేషం కోపేన పూరయేత్..!' అని సంస్కృతంలో ఓ నానుడి. ఒక సమస్యనో, చర్చనో తుదిదాక ఓపికగా హ్యాండిల్ చేయడం చేతకానివారు.. మధ్యలోనే కోప్పడి, ఆ కోపంతోనే విషయాన్ని పూరించినట్టు అనుకుంటారట. ప్రాజెక్టుల అప్పగింతపై సీఎం రేవంత్ స్పందన అలాగే ఉన్నది. రాష్ట్ర భవిష్యత్తుకు కీలకమైన ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడంపై ప్రభుత్వం తరపున వివరణ ఇవ్వడానికి పూనుకొని.. చివరకు పూనకం వచ్చినట్టుగా ఊగిపోయారు. కేసీఆర్‌పై వ్యక్తిగత దూషణలకు దిగి.. కీలకమైన ప్రాజెక్టుల సబ్జెక్టుకు నీళ్లొదిలారు.

*ముఖ్యమంత్రి అయినా.. సమాధానం చెప్పే స్థానంలో ఉన్నా.. పరనిందకే రేవంత్ ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యం బయటపడుతుందనుకున్న ప్రతిసారీ.. దూషణలకు దిగడం పరిపాటిగా మారింది. దావోస్‌లో తన ఆంగ్లభాష నవ్వులపాలవడంతో.. దాన్ని కప్పిపుచ్చుకునేందుకు లండన్‌లో గోతుల భాష మాట్లాడారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ప్రజాభవన్ ముందు తన ఆటోకు డ్రైవర్ నిప్పుపెట్టడంతో ఆ మంటల్ని మరిపించడానికి.. ఇంద్రవెల్లిలో 'దంచుడు' మాటలు మాట్లాడారు. ఇప్పుడు కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింతపై మీడియా ప్రశ్నలకు చిర్రెత్తిన రేవంత్.. మళ్లీ నోటికి పనిచెప్పారు. ఎక్కడ సర్కారు దోషిగా నిలబడుతుందోనని.. బూతుల భాషను అందుకున్నారు.*

ఎన్నికల వేళ సాగర్‌పైకి జగన్ పోలీసులను పంపితే కేసీఆర్ ప్రభుత్వం చూస్తూ ఉండిపోయిందన్నారు రేవంత్. కోడ్ అమల్లో ఉన్నప్పుడు, ఆపద్ధర్మ సీఎంగా ఉన్న కేసీఆర్ నిర్ణయాలు ఎలా తీసుకుంటారు? 2014లో విభజన చట్టం రూపొందించిందే కేంద్రంలో కాంగ్రెస్ సర్కారు ఉందన్న విషయం మాట్లాడని రేవంత్.. తన వైఫల్యాన్ని రాష్ట్ర సాధకుడిపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మరి, పదేండ్లు ప్రాజెక్టులు కేంద్రం చేతికి ఎందుకు పోలేదు? కాంగ్రెస్ సర్కారు వచ్చిన 60 రోజుల్లోనే కృష్ణా ప్రాజెక్టులపై అధికారం ఎలా కేఆర్ఎంబీ పరమైంది?

***అన్నీ ప్రశ్నలే..! సర్కారు వైపు నుంచి స్పష్టమైన సమాధానం రాని ప్రశ్నలు. వాటికి జవాబివ్వలేక.. పరనింద! పలాయనం!***

# అప్పగింతపై ఒప్పుకోలు

## విభజన చట్టం ప్రకారమే కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు.. సీఎం పరోక్ష అంగీకారం



### ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు అన్యాయం జరగలేదు!

సాగునీటి ప్రాజెక్టుల విషయంలో అప్పుడే బాగున్నది › 13
కేఆర్ఎంబీపై సమాధానం చెప్పలేక ఉత్తమ్ వింతవాదన
ఇరిగేషన్ మంత్రిపై మండిపడుతున్న తెలంగాణవాదులు

నీటి వాటాలు తేలేవరకూ కేఆర్ఎంబీకి పెత్తనమివ్వబోం
అసెంబ్లీలో చర్చిస్తాం.. అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తాం
మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలు
కేసీఆర్ ప్రభుత్వానికి అబద్ధాలను ఆపాదిస్తూ ఆరోపణలు
విభజన చట్టం చేసినప్పుడు కేంద్రంలో ఉన్నది కాంగ్రెస్సే
తెలంగాణకు 299 టీఎంసీలని నిర్ధారించిందీ ఆ సర్కారే
సెక్షన్ 3 ప్రకారం కాకుండా 89 ప్రకారం నిర్దేశించి ధోకా
వాస్తవాలు విస్మరించి రాష్ట్ర సర్కారు కప్పదాటు యత్నం

**ప్రభుత్వ వైఫల్యాన్ని దాచి పెట్టేందుకు రేవంత్ ఆపసోపాలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ): ఒకవైపు కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించిన కాంగ్రెస్ సర్కారు ఇప్పుడు అది గత ప్రభుత్వం హయాంలోనే జరిగిందంటూ పచ్చి అబద్ధాలకు తెర తీసింది. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పత్రికాముఖంగా కొన్ని డాక్యుమెంట్స్ చూపి వాటి ఆధారంగా బీఆర్‌ఎస్‌ను నిందించే యత్నం చేశారు. గత ప్రభుత్వమే తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టి ఒప్పందాలు చేసుకొన్నదని, ప్రాజెక్టుల అప్పగింతకు అంగీకరించిందని, ప్రాజెక్టుల నిర్వహణకు బోర్డులకు సీడ్‌మనీ ఇవ్వడానికి బడ్జెట్ నిధులను పొందుపరిచిందంటూ సీఎం రేవంత్ ఎదురుదాడికి దిగారు. డాక్యుమెంట్లలో ఒకటి అర వాక్యాలు చదివి మిగతా ప్రధానాంశాలను విస్మరించి రాష్ట్ర ప్రజలను పూర్తిగా తప్పుదోవ పట్టించేందుకు యత్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు చేసిన అన్యాయాన్ని కూడా బీఆర్‌ఎస్‌పైకి నెట్టేందుకు పూనుకొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించిన అంశాలన్నీ పూర్తిగా అసత్యమని ఆయా › 13వ పేజీలో

## కృష్ణా జలాలపై హక్కులను కాపాడుకుందాం

ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలను నిరసిద్దాం
ప్రాజెక్టుల అప్పగింత నష్టాన్ని ప్రజలకు వివరిద్దాం
పదేండ్ల కృషిని, మన విజయాలను తెలుపుదాం
బీఆర్‌ఎస్ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం
రేపు తెలంగాణ భవన్‌లో ముఖ్యకార్యకర్తలతో భేటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ): కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత వైఖరిని నిరసిద్దామని బీఆర్‌ఎస్ శ్రేణులకు పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింతకు ప్రభుత్వం అంగీకారం తెలపటం దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులపై గొడ్డలిపెట్టు అని ఆందోళన వ్యక్తం చేశారు. కేఆర్ఎంబీకి సాగర్, శ్రీశైలం సహా కృష్ణా ప్రాజెక్టులను అప్పగించటం రైతాంగ వ్యతిరేక నిర్ణయమని తెలిపారు. ఆదివారం నందినగర్‌లోని నివాసంలో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ అత్యున్నత స్థాయి సమావేశం కొనసాగింది. సమావేశానికి కృష్ణాబేసిన్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు అందుబాటులో › 13వ పేజీలో

### మన క్వారీలు బంద్.. ఆంధ్ర లారీలకు గేట్లు ఓపెన్

## ఇసుక ధర డబుల్



నెలలోనే రూ.1,100 నుంచి రూ.2300కు టన్ను ఇసుక
లాలూచీ పడ్డది ఎవరు?.. కొరత సృష్టిస్తున్నది ఎవరు?

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ): ఇసుక ధర డబుల్ అయ్యింది. రాకెట్ వేగంతో దూసుకుపోతున్నది. గడిచిన నెల రోజులుగా పెరుగుతూ.. పెరుగుతూ ఇప్పుడు డబుల్‌ను మించింది. కొన్ని చోట్ల డబుల్ ఉంటే.. మరికొన్న చోట్ల డబుల్‌ను మించి పోతున్నది. ఊహించని ఈ హటాత్పారిణామానికి నిర్మాణదారులు ఖిన్నులవుతున్నారు. ఇప్పుడు హైదరాబాద్ మార్కెట్‌లో ఇసుక ధరలు ఆల్‌టైం హైగా ఉన్నాయని నిర్మాణ సంస్థల ప్రతినిధులు చెప్తున్నారు. గడిచిన పదేండ్లలో ఈ ధర ఎన్నడూ లేదని వ్యాపారులు, లారీల యజమానులు చెప్తున్నారు. అంతే కాదు.. రాష్ట్రంలోని ప్రధాన ఇసుక క్వారీలన్నీ మూసివేశారని లారీల యజమానులు చెప్తున్నారు. ఇక ఇసుకను ఎక్కడి నుంచైనా బుక్ చేసుకోవడానికి కేసీఆర్ ప్రభుత్వం ఉద్దేశించి రూపొందించిన ఆన్‌లైన్ ఇసుక బుకింగ్‌కు సంబంధించిన వెబ్‌సైట్ కూడా ఓపెన్ › 14వ పేజీలో






## మా బిడ్డలది హత్యే

ఉరేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నరు.. వాళ్లు అంత పిరికోళ్లు కాదు
వార్డెన్, వాచ్‌మన్, ఆటోడ్రైవర్‌పైనే అనుమానాలు.. బాధ్యులను శిక్షించాలి
మృతుల తల్లిదండ్రుల డిమాండ్.. ఎస్సీ హాస్టల్, దవాఖాన ఎదుట ఆందోళన
బీఆర్‌ఎస్, ప్రజాసంఘాల మద్దతు.. నిరసనకారులపై పోలీసుల లాఠీచార్జి
ఉద్రిక్త పరిస్థితులు.. మిన్నంటిన రోదనలు.. కలిచివేసిన ఆర్తనాదాలు › 14



ఆదివారం శిల్పకళావేదికలో పద్మ అవార్డు గ్రహీతల సన్మాన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సినీనటుడు చిరంజీవి, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, పొంగులేటి, జూపల్లి కృష్ణారావు

## టీఎస్ కాదు; టీజీ!

వాహనాల రిజిస్ట్రేషన్‌లో మార్పునకు చట్టం
రాష్ట్ర అధికారిక లోగో, తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖల్లోనూ మార్పులు
రాష్ట్ర గీతంగా 'జయజయహే తెలంగాణ'
హైకోర్టుకు 100 ఎకరాలు కేటాయింపు
మరో 2 గ్యారెంటీలపై అసెంబ్లీలో ప్రకటన
కులగణనపై అధికారులతో అధ్యయనం
8 నుంచి బడ్జెట్.. క్యాబినెట్ నిర్ణయాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ): తెలంగాణ అధికారిక చిహ్నాలను, గుర్తింపును మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అధికారిక లోగో, తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్చాలని తీర్మానించింది. వాహనాల రిజిస్ట్రేషన్‌ను ఇకపై టీఎస్ నుంచి టీజీగా మార్చేందుకు చట్టం చేయనున్నది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన క్యాబినెట్ సమావేశం పలు నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను మంత్రులు › 14వ పేజీలో

## పాలేరు నీళ్ల కోసం పోరు బాట

సాగర్ నీటిని వదలాలని ఖమ్మంలో ఆందోళన
రిజర్వాయర్ నుంచి నీటి విడుదల చేసుకున్న రైతులు
చర్చలు జరిపి శాంతింపజేసిన అధికారులు



కూసుమంచి, ఫిబ్రవరి 4: ప్రస్తుత వ్యవసాయ సీజన్‌కు సాగర్ జలాల కొరత ఏర్పడటంతో ఖమ్మం జిల్లా ఆయకట్టు రైతులు ఆదివారం పాలేరు రిజర్వాయర్ వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం అనధికారికంగా తాగునీటి అవసరాలకు నిల్వ చేసిన నీటిని సాగర్ పాత కాలువ నుంచి దిగువకు విడుదల చేశారు. దీంతో రిజర్వాయర్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఖమ్మం జిల్లాలో వ్యవసాయం 90 శాతం నాగార్జున సాగర్ జలాల పైనే ఆధారపడి ఉంటుంది. సాగర్ ప్రాజెక్ట్ నుంచి కాలువల ద్వారా పాలేరు రిజర్వాయర్‌కు చేరుకుని అక్కడి నుంచి జిల్లా నలుమూలలకు నీళ్లు వెళ్తాయి. రైతులు ఆ నీటితో పంటలు పండిస్తారు. ఎగువన జలాలు నిండుకోవడంతో ప్రస్తుత సీజన్‌లో రైతులు సాగునీటి › 13వ పేజీలో

## అశోక్‌రెడ్డి ఔట్

సమాచారశాఖ ప్రత్యేక కమిషనర్‌గా హన్మంతరావు
టీఎస్‌పీఎస్సీ కార్యదర్శిగా నవీన్ నికోలస్ బదిలీ › 3

**9 మంది ఐఏఎస్‌లు, ఒక ఐఎఫ్‌ఎస్ బదిలీ**